**మినీకథ**

# మచ్చుముక్క



ఉదయం తొమ్మిది గంటలవుతుంది. నేను లోపల వంట హడావిడిలో వున్నాను.

ఇంతలో ....

"అమ్మగారూ .... ఓ అమ్మా"....

.... .... ....

"ఓ ధర్మతల్లీ"....

"ఇం త ము ద్దె య్య మ్మా! పుణ్యం వుంటుంది. పేణం పోతన్నాది తల్లీ ఆకలితో"....పెద్దగొంతుతో అరుస్తోంది.

ఇంత చద్ది కెరడు. ఆవకాయ ముక్కతో బయటకు వచ్చాను. చద్ది కెరడు దాని గిన్నెలో వడేసి లోపలికి వచ్చేశాను. మళ్ళీ ఒక పదినిమిషాల తర్వాత ఎందుకో బయటకు వచ్చేసరికి ఇంకా అక్కడే తటపటాయిస్తూ నుంచున్న ముష్టిదాన్ని చూస్తే నా గుండె "గుభేలు" మంది. దొంగ పీనుగ ఏదైనా దొంగతనం చెయ్యడానికిగాను అనూపానూ చూసుకోడం లేదుగదా! అని అనుమానం వచ్చింది.

"అమ్మగారూ .... ఓ పాతచీరుంటే వడెయ్యండమ్మా!"

"చాల్చాల్లే. పెట్టింది పట్టుకెళ్ళక అవలింకా ఇక్కడెందుకు నుంచున్నావు?— పో అవతలికి"—? కసిరాను.

"కోపం సెయ్యమాకండి అమ్మగారూ! ఒక మాట సెపుతాను ఇనుకోండి !!"

చెప్పమన్నట్టు చూశాను.

"నేను....నేను....నా దగ్గర".. మాటలు నసుగుతూ.గుటకలు మింగుతుంటే ఒళ్ళు మండింది నాకు.

"ఏవిఁటే—? గు ట క లు మింగుతున్నావు ?"

"ఏంనేదమ్మగోరూ...."!! అం టూ బొడ్లోంచి ఒక చిన్న వెలక్కాయంత పాత గుడ్డ మూటతీసి.... అటూ.ఇటూ దిక్కులు చూస్తోంది.

దీనివరస నాకేమీ అంతుబట్టకపోయినా మాహా క్యూ రి యా సి టీ గా వుం ది. ఆ మూటలో ఏముందోనని ?

"అటు దొడ్డేపుకి వదండమ్మగోరూ !" అంటూ దొడ్లోకి దారితీసింది.

మూటవిప్పి మెట్లమీద పరిచింది

నా కళ్ళు ఒక్కసారి జిగేల్ మనేలా మెరుస్తున్నాయి చింకి మూటలో బంగారు గుళ్ళు. ఒక్కసారి నా మనోఫలకం మీదికి చాలాకాలంనుంచీ చేయించుకోవా లనుకునే కాసికాయ గుళ్ళగొలుసు నాట్యం చెయ్యసాగింది. అయినాసరే బింకంగా మొహం పెట్టి "ఎక్కడివే నీకు యివన్నీ?....అడుక్కునే దానికి ఎలా వచ్చాయి? ఎవరికొంప గుల్ల చేశావు"....? అంటూ విరుచుకుపడ్డాను.

"కోపం సెయ్యమా కండమ్మగారూ"—! అంటూ కష్టపడి అడుక్కున్న సొమ్ము కూడేసి చేయించానంది. నేను గట్టిగా దబాయించేసరికి మూట వళంగా దొరికిందనీ నసిగింది మళ్ళీ కాసేపు కిందామీదా పెట్టేసరికి అడుక్కుందామని వెళ్ళినచోట కంసాలాయన ఈ గుళ్ళు చేస్తూ ముష్టివెయ్య మూడొందల కంటే ఎక్కువ చెయ్యదు" అన్నాడు. (అప్పుడు కాసు నాలుగొందలే లెండి.)

సాయంత్రం అది రాగానే "ఇది చాలా నాసిరకం బంగారం అన్నాడు విశ్వబ్రామిన్. గీటుకు రాలేదు. కాసు రెండు వందలకు కూడా దండగే" అంటూ విశ్వబ్రామిన్ చెప్పిన దానికి ఇంకో వంద తగ్గించి చెప్పా.

దానికి లోపలికి వెడితే పిల్లగోడు ఎత్తుకొచ్చాడనీ నానారకాలుగా చెప్పింది.

దానికే రకంగా దొరికితే నాకెందుకూ ? దొంగ సొమ్ము గదా! చౌకగా దొరికితే మనసు తీర్చుకుందామనే ఉబలాటంతో బేరానికి దిగాను.

అసలు రేటుకి వంద తగ్గిస్తానని రెండు వందలు తగ్గిస్తానని నేను బెదిరించిన బెదిరింపులకి పాపం లొంగి తగ్గించింది ధర. (దీని తాతగారి సొమ్ములాగ.) అ స లు బంగారం మంచిదో కాదో విశ్వకర్మనిపిలుస్తానంటే "నన్ను రచ్చకీడ్చకండమ్మా- ఏదో ఇంత అ డు క్కు తిని పొట్టపోసుకునే వాళ్ళం" అంటూ కాళ్ళట్టి బతిమాలింది. "కావలిస్తే ఈ మచ్చుముక్క పట్టుకెళ్ళి కంసాలాయనికి చూపించుకోండి — ఈ లోపుగా నేను సందేల దాకా అడుక్కుని వత్తా"నని చెప్పి పెసర బద్దలాంటి మచ్చుముక్క నా చేతిలో పెట్టి అడుక్కోడానికి వెళ్ళిపోయింది.

దాన్నటు వెళ్ళనిచ్చి నేను విశ్వబ్రాహ్మణుని పిల్చి మచ్చుముక్క చూపించాను. అతగాడు గీటుపెట్టి "బాగా నాసిరకం బంగారం.

"చచ్చినాడి పెళ్ళికి వచ్చిందే కట్నం" అని అదేమీ పేచీ పెట్టకుండా దాని గోతాం లాంటి సంచీలోంచి త్రాసు తీసింది. దాని తెలివితేటలకి ఆశ్చర్యపోయాను. నా మెళ్ళో రెండు కాసుల గొలుసు వుంటే అది త్రాసులో రెండోవైపు వేసి ఒకవైపు గుళ్ళు వేయించి దానెత్తుకే తూయించుకున్నాను. డబ్బు బొడ్లో దోపుకుని అది వెళ్ళిపోయింది.

ముష్టిది వెళ్ళిపోయాక నాల్గు రోజులు పోయాక స్వర్ణకారునికి కబురుపెట్టాను. ఆ గుళ్ళను చూసి అతను బిత్తరబిగిసిపోయాడు. "ఇవి డి బ్బా లో పారెయ్యండమ్మా !!" అన్నాడు. నాకు నిలువుగుడ్లు పడ్డాయి. మరి మచ్చుముక్క మాటేమిటి? ఆ ముష్టి పీనుగ ఆ మచ్చుముక్క ఎరగా చూపెట్టి ఎంత మందిని దగా చేస్తుందో? దాని దొక ఊరా! ఒక లోకమా! ఎక్కడ తిరుగుతోందో! ఎంత మందికి ఈ మచ్చుముక్క ఎరగా చూపెట్టి ఎంత మంది దగ్గర ఎన్ని వందలు గుంజుతోందో? కాబట్టి నా లాంటి ఆడవాళ్ళూ! "తస్మాత్ జాగ్రత్త !!

—చోరగుడి రాజరాజేశ్వరి